క్లుప్తంగా

కలెక్టర్‌ను కలిసిన రేషన్‌డీలర్ల సంఘ సభ్యులు


కలెక్టర్‌ను కలిసిన రేషన్ డీలర్లు

మెదక్: మెదక్ రేషన్‌డీలర్ల సంఘ నాయకులు బుధవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ రాజార్షి, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లను ఆ సంఘ సభ్యులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఆనంద్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్, మెదక్ మండల అధ్యక్షుడు భిక్షపతి, నర్సాపూర్ మండలాధ్యక్షుడు సుధాకర్, మెదక్ పట్టణాధ్యక్షుడు అజీమ్, నాయకులు నర్సింలు, గోవర్ధన్ రెడ్డి, నవీన్ పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ అందజేత


ఎల్‌ఓసీని అందిస్తున్న కాంగ్రెస్ నేత రాజిరెడ్డి

నర్సాపూర్: చిలిప్‌చెడ్ మండలంలోని బండపోతుగల్ గ్రామానికి చెందిన బూదెమ్మ కుటుంబ సభ్యులకు చికిత్స కోసం రూ.2లక్షల ఎల్‌ఓసీని పీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి బుధవారం అందచేశారు.

రేపు ఎల్ఈడీ లైట్ల ప్రారంభం

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రంన శివ్వంపేటలో ఏర్పాటు చేసిన ఎల్ఈడీ (వీధి దీపాలు) శుక్రవారం ప్రారంభించనున్నట్లు జెడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా, సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

తూప్రాన్: కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పట్టణ ఉపాధ్యాక్షుడు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో ప్రజల వద్దకే పాలన, ప్రజాపాలన వేదిక గ్రామాల్లో ఏర్పాటు చేసి అందిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో కొండల్ రెడ్డి, రాజు రెడ్డి, మన్నె రాజు, మహేందర్ రెడ్డి, పోచమ్మ,మంజుల, సత్యనారాయణ, యాదగిరి, రమేశ్ పాల్గొన్నారు.

రక్తదాతల కోసం వేడుకోలు


చికిత్స పొందుతున్న చిన్నారి

శివ్వంపేట(నర్సాపూర్): ఆరు నెలల చిన్నారి గుండె సంబంధిత వ్యాధితో బాధ పడుతుందని ఏబీ గ్రూప్ రక్తం అవసరం ఉందని దాతల కోసం తల్లి దండ్రులు వేడుకుంటున్నారు. మండల పరిధిలోని బిజ్లిపూర్ గ్రామానికి చెందిన 6 నెలల చిన్నారి చిత్ర గుండె సంబంధిత సమస్య రావడంతో తల్లిదండ్రులు హైదరాబాదులోని స్టార్ ఆస్పత్రిలో చేర్పించారు. ఏబీ బ్లడ్ గ్రూప్ అవసరం ఉందని దాతలు ఆదుకోవాల్సిందిగా పాప తండ్రి బాబు వేడుకుంటున్నాడు. మరిన్ని వివరాలకు పాప తండ్రి ఫోన్ నెంబర్ 99519 66689ను సంప్రదించగలరు.

ప్రమాదంలో గాయపడిన వ్యక్తి కోమాలోకి ..

ఐదు రోజులుగా గాంధీ ఆస్పత్రిలోనే చికిత్స


చికిత్స పొందుతున్న వ్యక్తి

కౌడిపల్లి(నర్సాపూర్): రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి కోమాలోకి వెళ్లాడు. 5 రోజులుగా గాంధీ ఆస్పత్రిలోనే చికిత్స పొందుతున్నాడు. ఎవరైన ఇతన్ని గుర్తుపట్టినట్టైతే కుటుంబ సభ్యులకు తెలియజేయాలని ఎస్ఐ శివప్రసాద్‌రెడ్డి, ఏఎస్ఐ శ్రీనివాస్ బుధవారం తెలిపారు. డిసెంబర్ 30న రాత్రి మండలంలోని మహ్మద్ నగర్(ముంద్రాయి)గేట్ వద్ద జాతీయ రహదారిపై అతన్ని బైక్ ఢీకొంది. దీంతో తీవ్ర గాయాలయ్యాయి. బాధితున్ని బైక్‌పై ఉన్న వ్యక్తి, పోలీసులు నర్సాపూర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో గాంధీ ఆస్పత్రికి తరిలించగా.. ఐదు రోజులుగా చికిత్స పొందుతూ.. కోమాలోకి వెళ్లాడు. బాధితుడిని గుర్తు పడితే కౌడిపల్లి పోలీస్‌స్టేషన్ ఫోన్‌నంబర్ 87126 57898 తెలియచేయాలని పోలీసులు తెలిపారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

మనోహరాబాద్(తూప్రాన్): సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ కరుణాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కాళ్లకల్‌లో గ్రామస్తులకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.

ప్రజాపాలనతో సంక్షేమ పథకాలు

జిల్లా వ్యాప్తంగా బుధవారం ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా అధికారులు గ్రామ సభలు నిర్వహించి ప్రజల నుంచి ప్రభుత్వ పథకాల మంజూరు కోసం దరఖాస్తు ఫారాలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. ప్రజాపాలనతోనే సంక్షేమ పథకాలు అందుతాయన్నారు.


నర్సాపూర్‌లో దరఖాస్తు ఫారాలు స్వీకరిస్తున్న కమిషనర్ వెంకట్ గోపాల్, అధికారులు


జగ్గంపేటలో అధికారుల మాటలు వింటున్న గ్రామస్తులు


పెద్దశంకరంపేట(మెదక్): కమలాపూర్‌లో..


చేగుంట(తూప్రాన్): వల్లభాపూర్‌లో మాట్లాడుతున్న మండల ప్రత్యేక అధికారి


కొల్చారం(నర్సాపూర్): వరిగుంతంలో ప్రజా పాలనలో కాంగ్రెస్ పార్టీ నాయకులు


కౌడిపల్లి(నర్సాపూర్): నాగ్సాన్‌పల్లిలో ..

హామీలన్నింటిని అమలు చేయాలి

నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి

శివ్వంపేట(నర్సాపూర్): ఎన్నికల కన్న ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేయాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని నవాబుపేట, లచ్చిరెడ్డిగూడం, దొంతి, గుండ్లపల్లి గ్రామాల్లో అధికారులు ప్రజాపాలన నిర్వహించారు. నవాబుపేట గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలనలో ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజల కోసం ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాల కోసం తప్పకుండా సహకరిస్తామన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, ఎంపీడీఓ భారతి, తహసీల్దార్ శ్రీనివాస్‌చారి, ఆర్ఐ కిషన్, ఎంపీఓ తిరుపతిరెడ్డి, ప్రజాప్రతినిధులు ఉన్నారు.


నవాబుపేటలో ప్రజల విజ్ఞప్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

నిజాంపేట(మెదక్): మండల పరిధిలోని కల్వకుంట, తిప్పనగుల్ల గ్రామాల్లో వికసిత్ భారత్ సంకల్ప యాత్రను నిర్వహించారు. ఈ మేరకు బుధవారం కల్వకుంట, తిప్పనగుల్ల గ్రామాల్లో వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా పేదవాడికి కేంద్ర ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు వివరించారు. ఈ సందర్భంగా నోడల్ ఆఫీసర్ శ్రీధర్, మండల్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. నిరుద్యోగ యువతకు ముద్ర లోన్లు, ఇన్సూరెన్స్, విశ్వకర్మ తదితర రుణాల గురించి ప్రజలకు వివరించారు. అలాగే ఏఈఓ శ్రీలత నానో యూరియా గురించి, అలాగే డ్రోన్ స్ప్రేయర్, ఎరువుల సబ్సిడీ, కేంద్ర ప్రభుత్వం ఎంత ఇస్తుందో వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సెక్రటరీ కవిత, ఆరోగ్యశాఖ సూపర్ వైజర్ ఉజ్వల రాణి, గ్యాస్ డీలర్స్ సంతోష్ కుమార్, సెంట్రల్ బ్యాంక్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మండల్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్

పెద్దశంకరంపేట(మెదక్): వికసిత్ భారత్‌లో భాగంగా మండలంలోని ఆరేపల్లి గ్రామంలో ఎల్ఈడీ స్క్రీన్ ద్వారా కేంద్ర పథకాలను ప్రజలకు అధికారులు వివరించారు. బీజేపీ మండలాధ్యక్షుడు కోణం విఠల్, ఏపీజీవీబీ బ్యాంక్ నోడల్ అధికారి వినయ్‌కుమార్, సర్పంచ్ రుక్మిణీబాయి, వైద్యులు వేదశ్రీ, వేదాద్రి, సిబ్బంది సాయిలు, ఏపీఎం గోపాల్, పంచాయతీ కార్యదర్శి అజ్మత్, బీజేపీ నాయకులు శ్రావణ్, కృష్ణ తదితరులు ఉన్నారు.

సెంట్రింగ్ డబ్బాల చోరీ నిందితుల అరెస్టు

చిన్నశంకరంపేట(మెదక్): ఇంటి నిర్మాణ పనులకు ఉపయోగించే సెంట్రింగ్ డబ్బాల చోరీకి పాల్పడ్డ ముగ్గురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్ఐ నారాయణ గౌడ్ తెలిపారు. మండలంలోని మడూర్, కొర్విపల్లి, చెన్నయ్‌పల్లి గ్రామ శివారులో సెంట్రింగ్ డబ్బాలు గుర్తు తెలియని దొంగలు దొంగిలించారు. ఈ విషయంలో ఎస్ఐ కేసు నమోదు చేసి, చేసుకొని దర్యాప్తు చేపట్టారు. ఇదే క్రమంలో రోజు వారి వాహనాల తనిఖీలో భాగంగా పద్మనాభస్వామి గుట్ట సమీపంలో మెదక్ రోడ్డుపై పోలీస్ సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీలు చేస్తుండగా మాసాయిపేటకు చెందిన సోహెల్, అంబాజీపేటకు చెందిన చంద్ర శరత్ ప్రసాద్, చందాపూర్‌కు చెందిన ప్రశాంత్ అను వ్యక్తులు అశోక్ లేల్యాండ్ ఆటోలో సెంట్రింగ్ డబ్బాలు లోడ్ చేసుకొని వెళ్తుండగా పోలీసులు వివరాల కోసం ప్రశ్నించారు. సరైన సమాధానం కోసం విచారణ చేపట్టగా వారు దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నారు. పలు మండలాల్లో మొత్తం 11 కేసులు నమోదు అయ్యాయి. మొత్తం 1135 సెంట్రింగ్ డబ్బాలను వారి నుంచి స్వాధీనం చేసుకొని ముగ్గురిని రిమాండ్‌కు పంపించినట్లు ఎస్ఐ తెలిపారు.

యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ


శివ్వంపేటలో క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు, నాయకులు

కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రం కౌడిపల్లి ఉన్నత పాఠశాలలో బుధవారం యూటీఎఫ్ 2024 సంవత్సరం క్యాలెండర్‌ను యూటీఎఫ్ మండలాధ్యక్షుడు శేషగిరిరావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రాజు, జిల్లా సభ్యురాలు శ్రీజ్యోతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

శివ్వంపేట(నర్సాపూర్): రాష్ట్రంలో విద్యారంగం, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని టీఎస్ యుటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి అన్నారు. బుధవారం మండల కేంద్రం శివ్వంపేట ఉన్నత పాఠశాలలో 2024 క్యాలెండర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ సీఆర్‌పీ విధానాన్ని రద్దు చేయండి

మనోహరాబాద్(తూప్రాన్): నూతనంగా ఎన్నికైన ప్రభుత్వం ప్రభుత్వ ఉపాధ్యాయుల సీఆర్‌పీ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని టీపీటీఎఫ్ మండలాధ్యక్షుడు నరసింగం, ప్రధాన కార్యదర్శి మురళి అన్నారు. బుధవారం మండలంలోని కాళ్లకల్ ఉన్నత పాఠశాల వద్ద జిల్లా టీపీటీఎఫ్ బాధ్యుల ఆధ్వర్యంలో వార్షిక క్యాలెడర్‌ను మండల నోడల్ అధికారి వెంకటస్వామి ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్లు మధుసూదన్‌రెడ్డి, రాజేంద్రప్రసాద్, జిల్లా కౌన్సిలర్‌లు నరసింహారావు, పురుషోత్తం, సభ్యులు సిద్ధిరాములు, మమత, స్వరూపరాణి, కవిత, సుజాత, హరికృష్ణ, గీత, మంజుల పాల్గొన్నారు.

◆ వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ



పెద్దశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలో అయ్యప్ప మహాపడిపూజను బుధవారం గురుస్వామి రామచంద్రాచారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మానిక్‌ప్రభు దేవాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అయ్యప్పస్వామికి ప్రత్యేక అభిషేకాలు, పుష్పాభిషేకం నిర్వహించి, అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భక్తులు నిర్వహించిన భజనలు, కీర్తనలు అందరిని అలరించాయి. కార్యక్రమంలో గురుస్వాములు, మురళిపంతులు, రాములు, శ్రీహరి, రామ్మూర్తి, సాయిరాం, పరంధాం తదితరులు ఉన్నారు.

◆ ఆలయ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయండి

నర్సాపూర్ రూరల్: మండలంలోని గొల్లపల్లిలో నిర్మిస్తున్న రేణుకా ఎల్లమ్మ ఆలయాన్ని త్వరలో పూర్తి చేయాలని గౌడ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వల్దాస్ మల్లేశ్‌గౌడ్ నిర్మాణ కమిటీ సభ్యులకు సూచించారు. ఆలయ నిర్మాణంలో భాగంగా గడపను పెట్టారు. కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు సత్యనారాయణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్,



రాజు గౌడ్, కృష్ణ గౌడ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

◆ దరఖాస్తులు సరిగా ఇవ్వలేదు

నర్సాపూర్: ప్రజాపాలనలో ప్రభుత్వం నుంచి వచ్చిన దరఖాస్తు ఫారాలు నిబంధనల మేరకు పంపిణీ చేయలేదని పట్టణంలోని పదో వార్డు కౌన్సిలర్ బుచ్చేష్‌యాదవ్ ఆరోపించారు. బుధవారం పదవ వార్డులో సభ ఏర్పాటు చేయడానికి ముందు దరఖాస్తు ఫారాలు వార్డు ఆఫీసర్ ఉదయ్‌కుమార్ పంపిణీ చేశారని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇష్టానుసారంగా ఫారాలు అందజేసినా.. రిజిస్టర్‌లో నమోదు చేయకపోవడం విచారకరమన్నారు. పేదలందరికీ ఫారాలు ఇవ్వలేదన్నారు. ఈ విషయమై కమిషనర్ వెంకట్‌గోపాల్‌ను వివరణ కోరగా.. పేదలైన అర్హులందరికీ దరఖాస్తు ఫారాలు అందజేస్తున్నామని చెప్పారు. పదో వార్డులో ఎక్కువ మంది ప్రజలు ఒకేసారి రావడంతో దరఖాస్తు ఫారాలు అందచేసినా.. నమోదులో కొంత జాప్యం జరిగిందని, పంపిణీ తర్వాత అందరి పేర్లను రిజిష్టర్‌లో నమోదు చేశారని ఆయన వివరించారు.

◆ సన్మానం



తూప్రాన్: సావిత్రిబాయి పూలే 193వ జయంతి వేడుకలను హైదరాబాద్‌లో బీసీ ఫేడరేషన్ కులాల సమితి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో తూప్రాన్ పట్టణంలోని అల్లాపూర్ గ్రామానికి చెందిన తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బాలకృష్ణ ప్రజాపతిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీసీ కులాల రాష్ట్ర అధ్యక్షులను సన్మానించడం జరిగింది.

అయోధ్య అక్షింతల ఊరేగింపు


మనోహరాబాద్(తూప్రాన్): కాళ్లకల్‌లో అక్షింతల కలశంను ఊరేగిస్తున్న భక్తులు

కౌడిపల్లి(నర్సాపూర్): అయోధ్య శ్రీరామ మందిరం అక్షింతలను భక్తిశ్రద్ధలతో ఇంటింటికీ పంపిణీ చేశారు. బుధవారం మండలంలోని సదాశివపల్లిలో సర్పంచ్ శోభ నర్సింగరావు గ్రామస్తులతో కలిసి ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామంలో అక్షింతలను పంపిణీ చేశారు.

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రం శివ్వంపేటతో పాటు పలు గ్రామాల్లో అయోధ్య రామ మందిర అక్షింతలను ఊరేగించారు. ఈ సందర్భంగా అక్షింతలను గ్రామస్తులు ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, భక్తులు ఉన్నారు.


శివ్వంపేట(నర్సాపూర్): గంగాయిపల్లిలో అక్షింతల ఊరేగింపు


నార్సింగి మండలంలోని శేరిపల్లిలో అయోధ్య అక్షింతలు పంపిణీ చేస్తున్న రామభక్తులు


కౌడిపల్లి(నర్సాపూర్): సదాశివపల్లిలో అయోధ్య శ్రీరామ మందిర అక్షింతల పంపిణీ

చిన్నశంకరంపేట(మెదక్): నార్సింగి మండలంలోని శేరిపల్లి గ్రామంలో ఇంటింటికీ అయోధ్య శ్రీరాముడి అక్షింతలు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ చెప్యాల మల్లేశం, శ్రీరామ తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యులు ప్రశాంత్, రాజు, నవీన్, లక్ష్మణ్, మధు పాల్గొన్నారు.

ప్రోత్సాహక బహుమతులు


విద్యార్థులతో టీచర్లు

రామాయంపేట(మెదక్): మండలంలోని ఝాన్సీ లింగాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు డిసెంబర్ నెలలో పూర్తిస్థాయిలో హాజరైన విద్యార్థులకు పాఠశాల హెచ్‌ఎం శ్యాంసుందరాచారి బుధవారం ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుదర్శనం, వెంకటేశం, ప్రసాద్, సుధారాణి, రమ్య పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు

పెద్దశంకరంపేట(మెదక్): మండలంలో నెలకొన్న విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు విద్యుత్‌శాఖ డీఈ కృష్ణారావు అన్నారు. బుధవారం పెద్దశంకరంపేటలోని సబ్ స్టేషన్‌లో నిర్వహించిన విద్యుత్ వినియోగదారుల సదస్సులో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. పేటతో పాటు ఆయా గ్రామాలకు చెందిన విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలపై అధికారులకు వినతిపత్రాలను అందజేశారు. సమస్యలను పరిష్కరించేందుకు త్వరలో చర్యలు చేపడతామని ప్రజలకు డీఈ వివరించారు. కార్యక్రమంలో ఏడీ మోహన్‌బాబు, ఏఈ శ్రీకాంత్, సబ్ ఇంజనీర్ శంకర్, లైన్‌మెన్ ఫణిందర్ తదితరులున్నారు.


దరఖాస్తులను స్వీకరిస్తున్న డీఈ కృష్ణారావు

సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయం

జిల్లా వ్యాప్తంగా బుధవారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో, పాఠశాలల్లో ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ.. భారతదేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త, రచయిత్రి సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.


పాపన్నపేట(మెదక్): సావిత్రిబాయి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న నాయకులు


రామాయంపేటలో..


టేక్మాల్‌లో ..


శివ్వంపేట(నర్సాపూర్): దొంతి పాఠశాలలో ..


పెద్దశంకరంపేటలో..


తూప్రాన్‌లో..